క్లుప్తంగా

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

పార్వతీపురంటౌన్‌: పార్వతీపురం మండలం నర్సిపురం సబ్‌స్టేషన్‌ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలగనుందని ఎలక్ట్రికల్‌ డీఈఈ వెంకటరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో గల కారాడవలస, పెదబొండపల్లి, పుట్టూరు, సూడిగాం, ఎమ్మార్‌నగరం, సంగంవలస, ఆర్‌కే బట్టివలస, చినబొండపల్లి, పెదమరికి, చినమరికి, లక్ష్మీనారాయణపురం, వెంకంపేట, నర్సిపురం, పట్టణంలోని వైకేఎం కాలనీ, వెంకంపేట గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలగనుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

నిత్యావసరసరుకులు, దుప్పట్ల పంపిణీ

సాలూరు: పట్టణంలోని నవజీవన్‌ ఆశ్రమంలో పలువురు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మాతృభూమి సేవాసంఘం, ఎన్‌వీఎస్‌బ్లడ్‌ బ్యాంక్‌ సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసరసరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులు సుధ, గోపాలరావు తదితరులు వాటిని అందించారు.పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో నవజీవన్‌ ఆశ్రమనిర్వాహకురాలు చిన్నమ్మ, పలుసేవాసంస్థల సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

సరస్వతిశిశుమందిర్‌ అభివృద్ధికి ఆర్థికసాయం



చెక్కును అందిస్తున్న 'మీకై మేము' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఇప్పిలి దిలీప్‌కుమార్‌

సాలూరు: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌ పాఠశాల అభివృద్ధికి 'మీకై మేము' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఇప్పిలి దిలీప్‌కుమార్‌, సభ్యులు ఆర్థికసాయం చేశారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా గురువారం రూ.5వేల చెక్కును పాఠశాల ప్రబంధకారిణి ప్రతినిధి టిక్కలి ధర్మారావుకు పాఠశాలలో అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సంస్థ తరఫున సాయం చేసినట్లు దిలీప్‌ తెలిపారు.కార్యక్రమంలో పలువురు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి పెద్దపీట

- ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి

సీతంపేట: ఐటీడీఏ ద్వారా గిరిజనాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పీఓ కల్పనాకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏలో నిర్వహించిన 75వ గణతంత్ర వేడుకల్లో ఆమె మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తున్నామన్నారు. ఇటీవల పీఎం జన్‌మన్‌ పథకంలో భాగంగా పీవీటీజీ కుటుంబాల సర్వే జరిగిందని చెప్పారు. ఆయా కుటుంబాలకు మంచినీటి సదుపాయాలు, రహదారులు, విద్యుత్‌ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రోషిరెడ్డి, ట్రైబల్‌ వెల్ఫేర్‌ ఇంజినీరింగ్‌ ఈఈ సింహాచలం, డీడీ అన్నదొర, డిప్యూటీ ఈఓ లిల్లీరాణి, ఐటీడీఏ స్పోర్ట్స్‌ ఇన్‌చార్జ్‌ జాకాబ్‌ దయానంద్‌, ఏఎంఓ కోటిబాబు, ఏటీడబ్ల్యూఓ మంగవేణి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ ఆవిష్కరణ

కురుపాం: స్థానిక ధూళికేశ్వరస్వామి ఆలయ ఆవరణలో నాయీ బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చీపురుపల్లి గౌరీశ్వరరావు చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎ.లక్ష్మణరావు, ఎం.గణపతి, ఎ.చిన్నారావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు



భామినిలో గ్రామపెద్దలతో మాట్లాడుతున్న బత్తిలి ఎస్సై చిట్టిపోలు ప్రసాద్‌

భామిని: అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకూడదని, ఎవరైనా పాల్పడితే పెద్దలు తమకు సమాచారం ఇవ్వాలని బత్తిలి ఎస్సై చిట్టిపోలు ప్రసాద్‌ అన్నారు. భామిని, పసుకుడి, సింగిడి గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న వివాదాలను పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరచుకోవాలన్నారు.



ఇండియా అక్షరమాలలో విద్యార్థులు



సీతానగరం: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈఓపీఆర్డీ వర్మ

ఘనంగా గణతంత్ర దినోత్సవం

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లావ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్‌ కార్యాలయాలు, విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కలెక్టర్‌ కార్యాలయం ప్రాంగణంలో జాయింట్‌ కలెక్టర్‌ ఆర్‌.గోవిందరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య పాలన దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీతానగరం: ఎంపీడీఓ కార్యాలయంలో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు



పార్వతీపురం టౌన్‌: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతీపురం: కలెక్టరేట్‌లో జెండాకు వందనం సమర్పిస్తున్న జాయింట్‌ కలెక్టర్‌ గోవిందరావు



ఎస్‌వీడీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పతాకావిష్కరణలో ప్రిన్సిపాల్‌ చలపతిరావు



పార్వతీపురం టౌన్‌: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్‌



పార్వతీపురం టౌన్‌: సెయింట్‌ పీటర్‌ పాఠశాలలో భరతమాత వేషధారణలో విద్యార్థులు



బలిజిపేట: ఎంపీడీఓ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీడీఓ విజయలక్ష్మి, అధికారులు, నాయకులు



సీతానగరం: పోలీస్‌స్టేషన్‌లో పతాకావిష్కరణ చేస్తున్న ఏఎస్సై శ్రీనివాసరావు



పార్వతీపురం టౌన్‌: ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో ఎస్పీ విక్రాంత్‌ పాటిల్‌



బలిజిపేట: పోలీస్‌స్టేషన్‌ వద్ద పతాకావిష్కరణ చేసిన ఎస్సై పాపారావు



పార్వతీపురం టౌన్‌: పోలీస్‌స్టేషన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణలో సీఐ కృష్ణారావు



సీతానగరం: పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్‌ ఎన్వీ రమణ



మక్కువ: గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జగనన్న సిద్ధం సభకు 55బస్సులు



ఉపముఖ్యమంత్రి కార్యాలయం సిద్ధం పోస్టర్లను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పూరించనున్న ఎన్నికల సమరసంఖారావం 'సిద్ధం' సభ శనివారం భీమిలో జరగనున్న నేపథ్యంలో హాజరయ్యేందుకు సాలూరు నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు సమాయత్తమయ్యారు. నియోజకవర్గం నుంచి సుమారు 55 బస్సులలో వైఎస్సార్‌సీపీ ముఖ్య శ్రేణులు ఆ సభకు వెళ్లనున్నట్లు సమాచారం. కాగా ఈ మేరకు సిద్ధం పోస్టర్లను ఉపముఖ్యమంత్రి రాజన్నదొర కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు ఉత్సాహంగా ప్రదర్శించారు.

కల్లుగీత కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర శ్రీ శయన కార్పొరేషన్‌ చైర్మన్‌ డీపీ దేవ్‌

వీరఘట్టం: కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర శ్రీ శయన కార్పొరేషన్‌ చైర్మన్‌ డీపీ దేవ్‌ కోరారు. మండల కేంద్రంలో శ్రీశయన సంఘ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులుగా ఉన్న శ్రీ శయన సంఘ సభ్యులు ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వైఎస్సార్‌ చేయూత, చేదోడు పథకాలను వర్తింపజేయాలని డిమాండ్‌ చేశారు. సమావేశంలో శ్రీ శయన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోడ అప్పారావు, ప్రతినిధులు గుజ్జల శాంతమూర్తి, డి.కన్న మాస్టర్‌, పూతి దుర్గారావు, పూతి రామ్మూర్తి, మెండి తవుడు, పూతి శంకరరావు పాల్గొన్నారు.

సైకిల్‌ వితరణ



సైకిల్‌ను విద్యార్థికి అందచేస్తున్న జోగినాయుడు మాస్టారు

సీతానగరం:

మండలంలోని మరిపివలస ఉన్నత పాఠశాలకు దూర ప్రాంతంనుంచి కాలినడకన వస్తున్న టెన్త్‌ విద్యార్థి అరవింద్‌కు బూర్జ గ్రామానికి చెందిన యామలపిల్లి జోగినాయుడు మాస్టారు ఓ సైకిల్‌ను శుక్రవారం వితరణ చేశారని ఇన్‌చార్జ్‌ హెచ్‌ఎం వి.తవిటినాయుడు తెలియజేశారు. ఈ మేరకు తవిటినాయుడు మాట్లాడుతూ పార్వతీపురం మండల పులిగుమ్మి గ్రామం నుంచి మరిపివలస ఉన్నత పాఠశాలకు కాలినడకన రావడంవల్ల ఆలస్యంగా తరగతులకు రావడాన్ని గుర్తించామన్నారు. ఎందుకు ఆలస్యంగా వస్తున్నావని ప్రశ్నించగా సైకిల్‌ కొనడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలిపాడని చెప్పారు. ఆ పేద విద్యార్థికి సైకిల్‌ సమకూర్చాలని కోరడంతో స్పందించిన జోగినాయుడు మాస్టారు తన ఇంటివద్ద ఉన్న సైకిల్‌ను వితరణ చేశారని తెలిపారు. సైకిల్‌ వితరణ చేసిన మాస్టారుకు విద్యార్థి అరవింద్‌ కృతజ్ఞతలు తెలియజేశాడు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి



వాహనాల రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్సై ఎం.రాజేష్‌

సీతానగరం: మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతి శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తామని, ఆ సమయంలో వాహన చోదకులు సహకరించాలని ఎస్సై ఎం.రాజేష్‌ కోరారు. ఈ మేరకు రాష్ట్ర రహదారిలో హనుమాన్‌–ఆర్వోబీ జంక్షన్‌ వద్ద సిబ్బంది ఆధ్వర్యంలో ఎస్సై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్‌ మాట్లాడుతూ వాహన చోదకులు రోడ్డుపైకి వచ్చిన సమయంతో వాహనాలకు సంబంధించిన రికార్డులు, లైసెన్స్‌ అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే మోటార్‌ వాహనాలు నడిపే సమయంలో మొబైల్‌ మాట్లాడుతుండడం, ట్రాఫిక్‌ నిబంధనలు పాటించక, వాహనాలు నడపడానికి ఎటువంటి అనుభవంలేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన చోదకులు సహకరించాలని కోరారు. వాహనాలతో రోడ్డుపైకి వచ్చిన వారు విధిగా వాహనానికి సంబంధించిన సీబుక్‌, బీమా, కాలుష్య నివారణ రికార్డులు, డ్రైవింగ్‌ లైసెన్స్‌తో రావాలని కోరారు. అలాగే వేగం కన్నా సురక్షిత ప్రయాణం శ్రేయస్కరమని, క్షేమంగా గమ్యానికి చేరుకోవడానికి వాహన చోదకులు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

వాకర్స్‌ క్లబ్‌ జిల్లా నూతన కార్యవర్గం



సమావేశంలో మాట్లాడుతున్న వాకర్స్‌ క్లబ్‌ సభ్యులు

పార్వతీపురం టౌన్‌: నోబుల్‌ ఇంటర్‌నేషనల్‌ వాకర్స్‌ క్లబ్‌ జిల్లా నూతన కార్యవర్గాన్ని స్థానిక శ్రీ వేంకటేశ్వర కల్యాణ మంటపంలో శుక్రవారం ఎన్నుకున్నారు. నోబుల్‌ ఇంటర్‌నేషనల్‌ వాకర్స్‌ ప్రెసిడెంట్‌ వి.మురళీమోహన్‌, డీవీ గుప్త, అభిమన్యుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో క్లబ్‌ జిల్లా గవర్నర్‌గా జామి నారాయణస్వామి, ట్రెజరర్‌గా ఏవీ.రమణ, సెక్రటరీగా డీవీ రమణ, డిప్యూటీ గవర్నర్‌గా డి.వెంకట నాయుడు, ప్రెసిడెంట్‌గా ఆర్‌ సత్యం నాయుడు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో క్లబ్‌ సభ్యులు, పురపాలక సంఘం వైస్‌ చైర్మన్‌ ఐ.గున్నేశ్వరరావు, ఎస్‌వీఎస్‌ రెడ్డి, ఎస్‌ఎస్‌ రాజు, పద్మావతి, మార్కండేయులు, వాకర్స్‌ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో నూతన నియామకాలు

పార్వతీపురం టౌన్‌:

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ సంస్థాగతంగా నూతన నియామకాలు చేపడుతోంది. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వై.ఎస్‌.జగన్‌మోహన్‌ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా క్రిస్టియన్‌ మైనారిటీ, మహిళా, దివ్యాంగుల, వైఎస్సార్‌ సేవాదల్‌ విభాగ కమిటీలను నియమించింది.

జిల్లా క్రిస్టియన్‌ మైనారిటీ విభాగం

అధ్యక్షుడు: పి.మల్రావు శ్రీనివాసరావు(స్టీవెన్‌) పార్వతీపురం
ఉపాధ్యాక్షులు: ఎస్‌ మనోహర్‌ పాలు (పార్వతీపురం), ఎస్‌.వరప్రసాద్‌ (కురుపాం)
జనరల్‌ సెక్రటరీలు: అలజంగి సుందర్రావు (పార్వతీపురం), సీహెచ్‌ గురుమూర్తి (సాలూరు), ఎస్‌వైఆర్‌ రాజకుమార్‌ (పాలకొండ) వి.సత్యం (కురుపాం)
సెక్రటరీలు: వి.మాధవ, ఎస్‌.సామ్యూల్‌రాజు (పార్వతీపురం), గొట్టాపు రామకృష్ణ, గుడివాడ సూర్యనారాయణ (సాలూరు), బి.సూర్యప్రకాష్‌, దుంగ డేవిడ్‌ (పాలకొండ), ఆర్‌.త్రినాథస్వామి, బి ప్రభాకర్‌ (కురుపాం)
జాయింట్‌ సెక్రటరీలు: కర్రి నాగేశ్వరరావు, సీహెచ్‌ రవి (పార్వతీపురం), బి. డేవిడ్‌ రాజు, గొట్టాపు నవీన్‌ (సాలూరు), ఒ.సామ్యూల్‌, కె.భూషణరావు, (పాలకొండ), ఎం శ్రీరాములనాయుడు, బి. సింహచలం (కురుపాం)

జిల్లా మహిళా విభాగ కమిటీ

అధ్యక్షురాలు: రెడ్డి పద్మావతి (సాలూరు)
ఉపాధ్యక్షులు: బలివాడ ఉమ (కురుపాం), గండి భాగ్యవతి (పార్వతీపురం)
జనరల్‌ సెక్రటరీలు: సమల లలిత (పార్వతీపురం), బవిరెడ్డి గౌతమి (సాలూరు), కుడంగి సరస్వతి (పాలకొండ), గుళ్ల అన్నపూర్ణమ్మ (కురుపాం)
సెక్రటరీలు: చెందాన భవాని, దాసరి నాగరత్నం (పార్వతీపురం) కె.పుష్ప, టి.మోహిని (సాలూరు), ఎస్‌.సుహాసిని, కె. వెంకటమ్మ (పాలకొండ), ఎం .అశ్విని, జి.విద్యారాణి (కురుపాం)
జాయింట్‌ సెక్రటరీలు: పి.లక్ష్మి, (పార్వతీపురం), డి.రామలక్ష్మి, కె.భవాని, ఎన్‌.గిరిజ (సాలూరు), ఎం.ఉషారాణి, ఎం.కళ్యాణి (పాలకొండ), ఎన్‌.హైమావతి, ఎన్‌.సుశీల(కురుపాం)

జిల్లా దివ్యాంగుల విభాగ కమిటీ

అధ్యక్షుడు: ఎం ప్రసాద్‌ (పాలకొండ)
జనరల్‌ సెక్రటరీలు: జి.సంతోష్‌ (పాలకొండ) ఎ.వెంకట నాయుడు (కురుపాం)
సెక్రటరీలు: ఎస్‌.ప్రకాశం, ఎస్‌.జనార్దనరావు (పాలకొండ), ఎం.ప్రసాద్‌, ఎ.నాగమణి (కురుపాం)
జాయింట్‌ సెక్రటరీలు: వై.చక్రవర్తి, బి.రాజీకుమార్‌ (పాలకొండ), వి.పోలయ్య, వి.అనురాధ (కురుపాం)

జిల్లా యువజన విభాగం కమిటీ

అధ్యక్షుడు: డా.రంగుముద్రి శివనరేంద్రనాయుడు (పార్వతీపురం)
ఉపాధ్యక్షులు: జె. దిలీప్‌ (పార్వతీపురం)
జనరల్‌ సెక్రటరీలు: బి. జగన్‌ (పార్వతీపురం), కె.చంటి (పాలకొండ), ఆర్‌.సత్తిబాబు (కురుపాం)
సెక్రటరీలు: వి.కళ్యాణ్‌, ఎస్‌.అవినాస్‌ అంబేడ్కర్‌, ఆర్‌.రమేష్‌రావు (పార్వతీపురం), ఎం.జగదీశ్వరావు (పాలకొండ), బి. కేశవ, జి.సుధ (కురుపాం)
జాయింట్‌ సెక్రటరీలు: సీహెచ్‌.సంతోష్‌కుమార్‌, కె.నారాయణరావు (పార్వతీపురం), ఎస్‌.రామారావు (సాలూరు), సీహెచ్‌ మల్లినాయుడు, టి.ధనుంజయరావు (కురుపాం)

జిల్లా వైఎస్సార్‌ సేవాదల్‌

అధ్యక్షుడు: ఎస్‌.రామకృష్ణ (సాలూరు)
జనరల్‌ సెక్రటరీలు: కె.వెంకటరావు (పార్వతీపురం), జి.వి.శ్రీను (కురుపాం), యు.జగన్మోహన్‌రావు (పాలకొండ)
సెక్రటరీలు: జి.రమేష్‌, పి.కామేష్‌ (పార్వతీపురం) బి.స్వామయ్య, ఎల్‌.చంద్రమౌళీశ్వరరావు (పాలకొండ), ఎం. శంకరరావు, ఎ.ఈశ్వరరావు (కురుపాం)
జాయింట్‌ సెక్రటరీలు: సీహెచ్‌ శ్రీనివాసరావు, జి.భాస్కరరావు (పార్వతీపురం), ఎస్‌.కృష్ణారావు, జి.సింహాచలం (కురుపాం), ఎం.ప్రభుకుమార్‌రాజు, డి.రమేష్‌బాబు (పాలలకొండ).

సకాలంలో కులగణన పూర్తి చేయాలి

గరుగుబిల్లి: కులగణనను సకాలంలో పూర్తి చేయాలని ఈవోపీఆర్‌డీ ఎల్‌.గోపాలరావు సూచించారు. మండలంలోని ఉల్లిభద్ర గ్రామంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేకు వస్తున్న సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేసి, తద్వారా సమాజ సమతుల్యతకు ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.